నమస్తే తెలంగాణ | ఆదివారం 7 జనవరి 2024
SUNDAY, JANUARY 07, 2024

అర్హులకు ప్రభుత్వ పథకాలు అందాలి

- దళిత బంధు పథకం రద్దు చేయాలనే ఆలోచన మానుకోవాలి
- పీర్జాదిగూడ సాధారణ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, పక్కన మేయర్ వెంకట్‌రెడ్డి

పీర్జాదిగూడ, జనవరి6: అర్హులైన పేదలందరికి ప్రభుత్వ పథకాలను అందజేయాలని, కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీలతో పాటు కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలను కూడా పేదలకు అందేలా చూడాలని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. శనివారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ జక్క వెంకట్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యేతో పాటు డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు సంబంధించిన 26 అంశాలతో కూడిన ఎజెండాను కార్పొరేటర్ల సమక్షంలో ప్రవేశపెట్టి చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ.. దళితులను ధనవంతులను చేయడానికే కేసీఆర్ ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని తీసుకువచ్చిందని, దీనిని రద్దు చేయాలనే ఆలోచనను మానుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. అభివృద్ధిలో మేడ్చల్ నియోజక వర్గానికి నాలుగు అవార్డులు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో మున్సిల్ కమిషనర్ ఇస్లాత్ నమ్య, కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కేసీఆర్ హయాంలోనే ఆలయాలు అభివృద్ధి

ఘట్‌కేసర్, జనవరి6: కేసీఆర్ హయాంలోనే రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధి జరిగిందని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి..యంనంపేట్ శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం నిర్వహించిన పల్లకి సేవ, అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ భాగ్యలక్ష్మి, పోచారం చైర్మన్ కొండల్‌రెడ్డి, వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కౌన్సిలర్ ఎన్.ధనలక్ష్మి కాశయ్య, ఆలయ కమిటీ చైర్మన్ పి.రాజేశ్ గౌడ్, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. అలాగే ఘట్‌కేసర్‌లో రెడ్డి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ, గురుకుల్ స్థలంలో జరిగిన ముగ్గుల పోటీల కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

గుండ్లపోచంపల్లిలో పైపులైన్ పనులు ప్రారంభం

మేడ్చల్ రూరల్, జనవరి 6: గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని ఊర్జిత విల్లాస్‌లో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మంచి నీటి పైపులైన్ పనులను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేసీఆర్ ప్రభుత్వం మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ నల్లా నీరు అందించి ప్రజల దాహార్తిని తీర్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు, వాటర్ వర్క్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాంకీ సంస్థ ప్రతినిధులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

చెత్త సేకరణను పకడ్బందీగా నిర్వహించాలి

మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, జనవరి 6: చెత్త సేకరణను పకడ్బందీగా నిర్వహించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం బోయిన్‌పల్లి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలో చెత్త సేకరణపై రాంకీ సంస్థ ప్రతినిధులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యం కోసం చెత్తను సకాలంలో సేకరించాలన్నారు. డిఫెన్స్ కాలనీ, వాయుపురి, బొల్లారం డంపింగ్ యార్డుల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. కార్మికుల ఆరోగ్యంపై ప్రభావం పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఆఫీసర్ రామకృష్ణారెడ్డి, సర్కిల్ ఇన్‌చార్జి సంతోష్, నర్సింహారావు పాల్గొన్నారు.

- **నేరేడ్‌మెట్ :** మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని శనివారం ఆయన నివాసంలో గౌతంనగర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు మేకల రాముయాదవ్, నాయకులు, కార్యకర్తలు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

బాధ్యతలు స్వీకరణ..

నేరేడ్‌మెట్, జనవరి 6: మల్కాజిగిరి జోన్ డీసీపీగా పీవీ. పద్మజా రెడ్డి (ఐపీఎస్) బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెకు ఏసీపీతో పాటు సీఐలు, ఎస్ఐలు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ డీసీపీగా పనిచేసిన జానకి ధరావత్ సౌత్ జోన్ డీసీపీగా బదిలీ కాగా ఆమె స్థానంలో బాలానగర్ నుంచి బదిలీపై పద్మజారెడ్డి వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు పాటుపడతానని తెలిపారు. పలు పోలీస్ స్టేషన్ల సీఐలతో డీసీపీ సమావేశం నిర్వహించి కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

మల్కాజిగిరి జోన్ డీసీపీగా బాధ్యతలు చేపట్టిన పద్మజారెడ్డిని ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డి శనివారం కలిసి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. – ఘట్‌కేసర్ రూరల్

భూముల కబ్జాపై నజర్

జవహర్‌నగర్, జనవరి 6: ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే వదిలేదిలేదని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కాప్రా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీలక్ష్మి హెచ్చరించారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ లోని పలు సర్వే నంబర్లలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను కాప్రా తాసీల్దార్ మతిన్ ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బందితో కలిసి శనివారం కూల్చివేశారు. కార్పొరేషన్‌లో ప్రభుత్వ భూములను పేపర్ లేఅవుట్ చేస్తూ అమాయక ప్రజలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారని, వారిపై ఇప్పటికే కేసులు నమోదు చేశామని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

సంక్షేమ పథకాలు అందిస్తాం

మల్కాజిగిరి, జనవరి 6: ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తామని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. శనివారం మచ్చ బొల్లారం డివిజన్ తోళ్ల కార్ఖాన సెంటర్ వద్ద ప్రజా పాలన దరఖాస్తులను మాజీ ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో హర్టికల్చర్ ఆఫీసర్ ప్రవీణ, కార్పొరేటర్ జితేందర్‌నాథ్ పాల్గొన్నారు.

కీసరగుట్ట ఆలయ చైర్మన్‌గా ప్రమాణం స్వీకారం చేస్తున్న నాగలింగం శర్మ

'కీసరగుట్ట' చైర్మన్‌గా తటాకం నాగలింగంశర్మ

కీసర, జనవరి 6: కీసరగుట్ట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయ నూతన చైర్మన్‌గా తటాకం నాగలింగంశర్మ శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. కీసరగుట్ట ఆలయ ప్రాంగణమందిరంలో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, జడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్ నేత వజ్రేశ్‌యాదవ్, హరివర్ధన్‌రెడ్డి సమక్షంలో ఆలయ కార్యనిర్వహణాధికారి నరేందర్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆలయ గర్భగుడిలో స్వామి వారిని, శ్రీ భవాని, శివదుర్గా అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వంశపారంపర్య ధర్మకర్తలు, సర్పంచులు, పలు పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు

మేడ్చల్, జనవరి 6 : మేడ్చల్ పట్టణంలోని హైటెక్ స్కూల్‌లో శనివారం మెడిసిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో విద్యార్థులకు కన్ను, చెవి, ముక్కు, గొంతు, థైరాయిడ్, చర్మ తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు.

- మేడ్చల్ కలెక్టరేట్ : లయన్స్ ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ కమలానగర్ ఆధ్వర్యంలో రాంపల్లి సిరి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో మహిళలకు రొమ్ము క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, దంత, కంటి పరీక్షలు 300 మందికి నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. అనంతరం లయన్స్ క్లబ్ సహకారంతో రాజేశ్వరి అనే నిరుపేద మహిళకు కుట్టు మిషన్‌ను అందజేశారు. ఈ వైద్య శిబిరంలో సిరి మల్టీ స్పెషాలిటీ దవాఖాన మేనేజింగ్ చైర్మన్ వి.పెంటయ్య గౌడ్, లయన్స్ క్లబ్ 320సీ గవర్నర్ హరీశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

38 కిలోల గంజాయి పట్టివేత

మేడ్చల్, జనవరి 6 : ద్విచక్ర వాహనంపై గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను మేడ్చల్ పోలీసులు పట్టుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం... రాజస్థాన్‌కు చెందిన ఉత్తమ్‌రావు, నాథురామ్ మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టాపూర్‌లో నివాసం ఉంటున్నారు. వీరిద్దరూ ఒడిశా నుంచి బస్సులో హైదరాబాద్ మహాత్మా గాంధీ బస్‌స్టేషన్‌కు శనివారం వచ్చిన గంజాయిని ద్విచక్ర వాహనంపై మేడ్చల్‌కు తీసుకువస్తున్నారు. ఈ క్రమంలో మేడ్చల్ పారిశ్రామిక వాడలోని భారత్ పెట్రోల్ బంక్ వద్ద 44వ జాతీయ రహదారిపై వాహన తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసుల కంటపడ్డారు. అనుమానం వచ్చిన పోలీసులు వారిని తనిఖీ చేయడంతో 38 కిలోల గంజాయిని ప్యాకెట్లలో తరలిస్తున్నట్లు గుర్తించారు.రూ.9.50 లక్షల విలువైన గంజాయిని, బైక్‌ను పోలీసులు స్వాధీనం చేసుకొని, నిందితులను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

శామీర్‌పేట ఈఎస్ఐ డిస్పెన్సరీని తెరవాలని ఆందోళన చేస్తున్న సీఐటీయూ నాయకులు, కార్మికులు

ఈఎస్ఐ డిస్పెన్సరీని వెంటనే తెరవాలి

శామీర్‌పేట, జనవరి 6 : శామీర్‌పేటలోని ఈఎస్ఐ డిస్పెన్సరీని వెంటనే తెరువాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. కొన్ని నెలలుగా శామీర్‌పేటలో నిర్వహిస్తున్న ఈఎస్ఐ డిస్పెన్సరీకి కిరాయి చెల్లించనందున ఇంటి యజమాని తాళం చేసిన విషయం తెలిసిందే. దీంతో శనివారం మండలంలోని కార్మికులు, సీఐటీయూ నాయకులు డిస్పెన్సరీ ఎదుట ఆందోళన చేశారు. డిస్పెన్సరీకి తాళం వేయడంతో ప్రజలు, కార్మికులు, రోగులు ఇబ్బందులు పడుతున్నారని, ఇంటి యజమానితో మాట్లాడి డిస్పెన్సరీని తెరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కిష్టప్ప, గణేశ్, స్వామిరెడ్డి, రమేశ్, బాల్‌రెడ్డి, గంగిరెడ్డి, మహేశ్వర్‌రావు, వరలక్ష్మి, సబిత, రజిత పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 6: మండల పరిధిలోని ప్రతాపసింగారం జడ్పీ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు బోధించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎం.రవికుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా సీతారామచంద్రస్వామి కల్యాణం

రామంతాపూర్,జనవరి 6 : నాచారం డీపీఎస్ క్యాంపస్‌లో శనివారం సీతారామచంద్రస్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. శ్రీ త్రిదండి రామానుజ చిన జీయర్ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులకు అయో ధ్య నుంచి వచ్చిన శ్రీరాముడి అక్షింతలను అందజేశారు. డీపీఎస్ పల్లవి స్కూల్ చైర్మన్ మల్కా కొమురయ్య, ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పాల్గొన్నారు.

కల్యాణపురి, సీతారామ కాలనీల్లో కార్పొరేటర్ పర్యటన

రామంతాపూర్, జనవరి 6 : చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ శనివారం డివిజన్‌లోని కల్యాణపురి, సీతారామ కాలనీల్లో విస్తృతంగా పర్యటించారు. నూతనంగా వేసిన పైపులైన్, దెబ్బ తిన్న సీసీ రోడ్లను పరిశీలించారు. పనులను వేగంగా పూర్తి చేయడంలో జాప్యం జరుగుతుందని కాలనీ వాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చారు. కాంట్రాక్టర్‌తో మా ట్లాడి వెంటనే జంక్షన్లను ఏర్పాటు చేయాలని, దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

వైద్య సేవలందించాలి..

శామీర్‌పేట, జనవరి 6 : ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో నారాయణరావు అన్నారు. మూడు చింతలపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి దమయంతి, తదితరులు పాల్గొన్నారు.

అవగాహన ..

శామీర్‌పేట, జనవరి 6 : అగ్ని ప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఫైర్ సేఫ్టీ అధికారి సుధాకర్ తెలిపారు. జగ్గంగూడలోని టీఎంఆర్ఎస్ మేడ్చల్ బాలుర-1 పాఠశాలలో శనివారం అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు నివారణ చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణ, కో ఆర్డినేటర్ ఉమ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకస్మిక తనిఖీ..

పీర్జాదిగూడ, జనవరి 6: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి.. కమలానగర్ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని శనివారం జిల్లా సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి తనిఖీ చేశారు. గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలకు ఇచ్చే ఆహారాన్ని పరిశీలించారు. అల్వాల్ సీడీపీఓ స్వాతి, సెక్టార్ సూపర్‌వైజర్ పార్వతి, సిబ్బంది పాల్గొన్నారు.

మేధా శక్తిని టీచర్లు గుర్తించాలి

మల్కాజిగిరి, జనవరి 6: విద్యార్థుల మేధా శక్తిని టీచర్లు గుర్తించి ప్రోత్సహించాలని మల్కాజిగిరి జిల్లా పరిషత్ స్కూల్ హెడ్ మాస్టర్ వీరేశం అన్నారు. శనివారం స్కూల్‌లో గ్లాండ్ ఫార్మా కంపెనీ సహకారంతో జన్యా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మాథ్స్, సైన్స్, విజ్ఞాన శాస్త్రం, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి, రఘు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్‌కు అండగా ఉంటా..

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కృష్ణానగర్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

కాప్రా, జనవరి 6: సీనియర్ సిటిజన్స్‌కు అండగా ఉంటామని, వారి సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ కృష్ణానగర్ కాలనీ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 క్యాలెండర్‌ను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి.శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సీనియర్ సిటిజన్స్ అధ్యక్షుడు ఎం.వి.రామచంద్రమూర్తి, ప్రధాన కార్యదర్శి దేవరాజ్, కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు సుఖేందర్‌రెడ్డి, మల్లారెడ్డి, ప్రతినిధులు సేనాపతి, బాలయ్యగౌడ్, అంజయ్యగౌడ్, గాలయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే శ్రీ సోమవంశ సహస్రార్జున క్షత్రియ సమాజ్ 2024 క్యాలెండర్‌ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. సోమవంశ సహస్రార్జున క్షత్రియ సమాజ్ అధ్యక్షుడు సూర్యప్రకాశ్ రతన్, సర్వేశ్, మన్మోహన్, రాంచందర్ పాల్గొన్నారు.

శ్రీరాముడి అక్షింతల కలశ శోభాయాత్ర

దమ్మాయిగూడ మున్సిపాలిటీ బండ్లగూడలో అయోధ్య రాముడి అక్షింతల ఊరేగింపులో భక్తులు

మేడ్చల్ జోన్ బృందం, జనవరి 6 : మేడ్చల్ నియోజకవర్గంలో శనివారం శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు అక్షింతల కలశ శోభాయాత్ర నిర్వహించారు. మేడ్చల్ మున్సిపాలిటీ, దమ్మాయిగూడలోని బండ్లగూడ, గుండ్లపోచంపల్లిలోని పామ్ మిడోస్‌లో నిర్వహించిన శోభాయాత్రకు మహిళలు, ప్రజలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు.కార్యక్రమంలో భక్తులు, తీర్థక్షేత్ర ట్రస్టు సభ్యులుపాల్గొన్నారు.

- మల్కాజిగిరి : మల్కాజిగిరి డివిజన్‌లోని ఆర్‌కే నగర్‌లో శ్రీరామ జన్మ భూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇంటింటికీ అయోధ్య రాములవారి అక్షింతల వితరణను భక్తులు, ట్రస్టు సభ్యులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

ప్రభుత్వ పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన

వైజ్ఞానిక ప్రదర్శనలు, కాంపిటీషన్స్ విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతాయని జన్య ఫౌండేషన్ కో ఆర్డినేటర్ రమణ, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు వెంకటేశం అన్నారు. తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జన్య ఫౌండేషన్-గ్లాండ్ ఫార్మా ఆధ్వర్యంలో పాఠశాలలో విద్యార్థులకు సైన్స్, మాథ్స్ విభాగాల్లో రంగోలి కాంపిటీషన్, ఎగ్జిబిషన్ నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేరీ, తిరుమలేశ్, నాగ శారద, అన్నపూర్ణ, వనజ, అమీనా, రజిని, శ్రీదేవి పాల్గొన్నారు. – శామీర్‌పేట, జనవరి 6

చంద్రశేఖర్‌కు డాక్టరేట్

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 6 : అరోరా ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకుడు కే చంద్రశేఖర్ జేఎన్‌టీయూ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. మండల పరిధిలోని కాచవానిసింగారం గ్రామానికి చెందిన కే చంద్రశేఖర్ ఎంవీఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల డీన్, కే వేణుగోపాలరావు మార్గదర్శకత్వంలో అన్ ఎన్హాన్స్‌డ్ ఫ్రేమ్‌వర్క్ ఫర్ కార్డియాక్ డిసీజ్ క్లాసిఫికేషన్ యూజింగ్ ఫీచర్ రిడక్షన్ అండ్ ఆప్టిమైజేషన్ టెక్నిక్స్ అనే థీసీస్‌తో డేటా మైనింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ లభించింది. డాక్టరేట్ పొందిన చంద్రశేఖర్‌ను కళాశాల యజమాన్యం సన్మానించింది.

కళాశాల వార్షికోత్సవం

రామంతాపూర్,జనవరి 6 : రామంతాపూర్ మెఘా జూనియర్ కళాశాల వార్షికోత్సవం ఉప్పల్ శిల్పారామంలో శనివారం ఘనంగా జరిగింది. కళాశాల చైర్మన్ నాగ మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మాలతీరెడ్డి, డైరెక్టర్ సీతారాం రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా 2022 ,23 సంవత్సరం పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో సెక్రటరి మంజురెడ్డి, ప్రిన్సిపాల్ రాధ పాల్గొన్నారు.

'స్వామి రామానంద' సంస్థలో యువతకు శిక్షణ, ఉపాధి

కీసర, జనవరి 6: స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో పలు శిక్షణ, ఉపాధి కోర్సులకు కీసర మండలంలో ఆసక్తి గల నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. బేసిక్ కంప్యూటర్ , అకౌంట్స్ అసిస్టెంట్, కంప్యూటర్ హార్డ్‌వేర్ అసిస్టెంట్, ఆటోమొబైల్ టూ -వీలర్ సర్వీసింగ్, సెల్‌ఫోన్ ఇంకా ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్, ఎలక్ట్రీషియన్, సోలార్ సిస్టమ్ ఇన్‌స్టాలేషన్, సర్వీస్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కోర్సులకు పదో తరగతి, ఇంటర్మీడియట్, బీకాం, ఐటీఐ ఉత్తీర్ణులైన వారు అర్హులని, 18 ఏండ్ల నుంచి 35 ఏండ్ల వయస్సు కల్గి ఉండాలన్నారు. దరఖాస్తు చేసుకొనే అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో పాటు జిరాక్స్ సెట్లను, 2 పాసుపోర్టు ఫొటోలు, ఆధార్ కార్డు, రేషన్ కార్డులను స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ జలాల్‌పూర్, పోచంపల్లి మండలం, యాదాద్రి జిల్లా అడ్రస్‌కు జతచేసి పంపాలన్నారు. వివరాలకు ఫోన్ నంబర్లు 9133908000, 9133908111, 9133908222, 9948466111లలో సంప్రదించాలని సూచించారు.

ముగిసిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

దరఖాస్తులు స్వీకరిస్తున్న మేడ్చల్ చైర్‌పర్సన్ దీపికానర్సింహా రెడ్డి, కమిషనర్ త్రిలేశ్వరావు

మేడ్చల్, జనవరి 6 : ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం శనివారం ముగిసింది. చివరి రోజు కావడంతో సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తులను స్వీకరించారు. మేడ్చల్ మున్సిపాలిటీలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహ రెడ్డి, కమిషనర్ టీఎస్‌వీఎన్ త్రిలేశ్వర్‌రావు పరిశీలించారు. మేడ్చల్ పట్టణంలో 23 దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేయగా.. మొత్తం 14,298 దరఖాస్తులు వచ్చాయి. అందులో ప్రభుత్వ పథకాలకు సంబంధించి 11,728 దరఖాస్తులు, మిగతా దరఖాస్తులు 3200 వచ్చాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ నర్సింహా రెడ్డి, మేనేజర్ శ్రీదేవి, ఆర్పీ పుణ్య కుమారి పాల్గొన్నారు.

- గుండ్లపోచంపల్లిలో మున్సిపల్ కమిషనర్ రాములు పర్యవేక్షణలో 15 వార్డుల్లో చివరి రోజు దరఖాస్తులు స్వీకరించారు. కాగా నియోజకవర్గ వ్యాప్తంగా 7 మున్సిపాలిటీలు, 3 కార్పొరేషన్లలో మొత్తం 1,33,899 దరఖాస్తులు వచ్చాయి. ఐదు మండలాల్లో మొత్తం 58,473 దరఖాస్తులు వచ్చాయి.

62,743 దరఖాస్తులు

కాప్రా, జనవరి 6: ప్రజాపాలనలో భాగంగా సర్కిల్ పరిధిలోని ఆరు డివిజన్లు కాప్రా, ఏఎస్‌రావునగర్, చర్లపల్లి, మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ, మల్లాపూర్, నాచారం నుంచి శనివారం వరకు ప్రజల నుంచి మొత్తం 62,743 దరఖాస్తులు అధికారులకు అందాయి. ఆఖరిరోజు 5428 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు.

దరఖాస్తుల స్వీకరణ

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 6 : అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 17, 18, 19 వార్డులలో శనివారం నిర్వహించిన ప్రజాపాలనలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్, కమిషనర్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Dt: 06/01/2024

The general public is hereby informed that, my clients (1) E.Venkateswar, S/o. Late E.V.Ramalingam & E.Ratna bai, aged about 55 years, Occ: Business, R/o: H.No.1-7-1002/2, Ramnagar, Musheerabad, Hyderabad-020, (2) Smt. G. Lalithamma, W/o. G.Chenna Reddy, Aged about 66 years, Occ: Business, R/o: H.No.11-13-554/2, Road No.15, Alkapuri, R.K.Puram, Saroornagar, Hyderabad-035, are the joint absolute owners and possessors of land bearing Plot No.2D (Part), admeasuring 800.00 Sq. Yards and Plot No.2D (Part) admeasuring 1200.00 Sq. Yards, respectively thus total admeasuring 2000 Sq. Yards, in Sy.Nos.53 & 54, situated at Mansoorabad Village, Saroornagar Revenue Mandal, under GHMC L.B.Nagar Circle, Ranga Reddy District which is bounded by North: Road to Karmanghat (120'0 Wide Road), South: Part of Plot No.2D pertaining to 400 Sq yards in Sy No.76 in Sahebnagar Kurdhu Village, East: 15'0 Wide Road, West: Neighbours House which is the schedule property.

It is to be informed that, if anyone came in to light and claiming that they are the owners of the above mentioned property by showing any documents, obtain the loan from bankers, other financial transactions my clients are not liable for any issues and my clients are no way concerned to either of persons or documents.

Sd/- **KUPPAM NAGA PRASAD**
ADVOCATE & ASSOCIATES,
O/o: Plot No.7 N/P, Road No.2,
Sowbhagyapuram Colony, Kothapet,
Hyderabad-500102.
Cell No.9866 750 710

IN THE COURT OF THE HON'BLE I ADDL.SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT L.B.NAGAR
O.S.No. 106 of 2023

Between:-
Mrs. Syed Jainab Sultana And others ...Plaintiffs
And
1. The Tahsildar Abdullapurmet Mandal, Ranga Reddy District
2. Shamshuddin Shaik
3. All Concerned ...Defendants

To
D-2 Shamshuddin Shaik, Flat No.201, H.No.1-3-28, Imperial Court Apartments, Street No.4. Habsiguda, Hyderabad, Telangana

Take notice that the Plaintiffs filed the above Suit for Declaration declaring the Plaintiffs are the Legal Heirs of late Syed Ikramuddin, who died on 27-05-2021 in respect of the Suit Schedule 'A' to 'D' Properties and the suit is stands posted to 25/01/2024 for your appearance and Written Statement. Hence, you are hereby directed to appear before the above Court on **25/01/2024** at 10.30 a.m. either in person or through an Advocate, failing which the matter will be decided, basing on the documents available on record.

SCHEDULE 'A' PROPERTY
All that property bearing Open Plot No.1245 admeasuring 380 Sq.yards, in Sy.Nos.376/26. 376/4, 376/3/A, which is situated at Batasingaram Village, now Abdullapurmet Mandal, Ranga Reddy District and bounded by: **NORTH:** Plot No.1246, **SOUTH:** Plot No.1244, **EAST:** Plot No.1248, **WEST** : 33' feet wide Road

SCHEDULE 'B' PROPERTY
All the property bearing Residential Flat No.302, bearing Municipal No.12-2-39/3/A/302 in Block 'A' on Third Floor, admeasuring 1142 Sq.feets and undivided share 38.00 Sq.yards, in the "Happy Homes Insha", situated at Murad Nagar, Mehdipatnam, Hyderabad and bounded by: **NORTH:** Flat No.301, **SOUTH:** Open to Sky, **EAST**: Flat No.303, **WEST:** Open to Sky.

SCHEDULE 'C' PROPERTY
All the Property bearing Open Plot No.495. Sy. No.96/2 and 96/3. admeasuring 311.11 Sq.yards or equivalent to 260.12 Sq.mtrs, situated at Bandlaguda Jagir. Rajendranagar Mandal. Ranga Reddy District and bounded by: **NORTH** Plot No.484, **SOUTH**: 33 feet wide Road, **EAST:** Plot No.496, **WEST:** Plot No.483.

SCHEDULE 'D' PROPERTY
All the Property bearing Open Plot No.62. Sy. Nos. 253, 254, 25, 260, 261, admeasuring 468.88 Sq.yards or equivalent to 391.248 Sq.mtrs, situated at Peddamangalaram Village, Moinabad Mandal, Ranga Reddy District and bounded by: NORTH: Plot No.63, **SOUTH:** Plot No.61, **EAST:** Neighbour's Lands, **WEST:** 30' feet Road

(BY ORDER OF COURT)
Sd/- **M/s.Smt.A.B.Lalitha Gayathri, Smt.N.Anula, P.Ashok Kumar,**
Advocates, Hyd.
Counsel for the Plaintiffs